# [illegible] - అయినదే

[illegible] భాస్కరం



వర్షం గంభీరంగా ప్రవహిస్తోంది. చెట్లు దూసుకు పోతూ దూరమైపోతున్నాయి. పచ్చిక మొలిచిన వేళ, పరిచిన తివాసీని జ్ఞాపకం తెస్తోంది. ఆసరా యిచ్చిన చెట్టుమీదికల్లా అల్లిబిల్లిగా అల్లుకు పోయిన తీగెలు చూస్తూవుంటే మానవజీవితంలో స్త్రీ పురుషులు ఒకర్నొకరు ఆధారం చేసుకుంటూ తర్వాత సత్యం గుప్తంగా గోచరిస్తోంది. వోవేపు వర్షం, వోవేపు పొలాలూ వున్న రోడ్డుమీంచి కారు నిశ్శబ్దంగా దూసుకుపోతోంది. ఎదురుగా వస్తున్న చల్లటిగాలి రాజా మనఃఫలకంలో గత స్మృతులని తవ్వి మేనువులకరింపజేస్తోంది.

* * *

వదినె చెల్లెలు రేణు బంగారు బొమ్మ. ఇప్పుడెంతైవుంటుందో—

ఆమధ్య ఒకటి రెండు సార్లు వెళ్ళినప్పుడు అక్కడ రేణు కనిపించలేదు. అడగాలనిపించింది. ఎవర్నడగాలి, ఎలా అడగాలి అనే ప్రశ్నలు. తట్టుక అడగనేలేదు.

ఓమారు తల్లికి మస్తీ చేసినప్పుడు ఒదిన్ని తీసుకురావడానికని వెళ్ళాడు. రిక్షాదిగి తలుపుతట్టాడు తను.

'రాజాబావా.......?' అంది రేణు

తలూపేడు తను.

'ఎంతపెద్దదానివయ్యేవు రేణూ!...'

'నువ్వో.....?'

'పోల్చలేకపోయేను—'

'లోపలికిరండి. అక్కా బావా పార్టీకెళ్ళారు'

తను బెంకుతూ లోకలికెళ్ళాడు. సంచీతీసి టేబిలు మీదపెడుతూ 'ఉండండి ఇప్పుడే వస్తా' అని రేణు వంటింటివేపు వెళ్ళింది.

కాఫీచేసి తెచ్చింది రేణు. చిన్నప్పుడు ఒదినతో కలిసి వాళ్ళింటికొచ్చిన రేణు—చిన్న గౌను, పిలక లాంటి జెడా, ఒకటి రెండు పళ్ళు అందంగా వూడిన నోరూ—ఆ ఆకృతి గుర్తుకొచ్చి నవ్వే వచ్చింది. కాఫీ పాల మారింది

'నవ్వుతున్నారేం ?'

'ఏంలేదూ. చిన్నప్పటి నీ తొస్సిపళ్ళు జ్ఞాపక మొచ్చి. "తొస్సిపూడి లాకుకాడ తొస్సిపళ్ళ చిన్నోడూ" అని పాడుతూవుంటార్లే. నువ్వు విన్లేదూ?' అన్నాడు తను నవ్వు ఆపుకోలేక నవ్వుకుంటూ.

రేణు నవ్వు తన నవ్వుకి శ్రుతికలిపింది.

'మునుపు నే వొచ్చినప్పుడిక్కడ కనిపించలేద ,



మువ్వు. . . .'

'అమ్మా నాన్నల దగ్గరుండేదాన్నప్పుడు. . .'

ఆ వాక్యంతో వచ్చిన బరువు గుర్తించలేదు తను.

'మరి వచ్చేశావేం?'

ముత్యాలదండ తెంచినట్టు కన్నీళ్ళు టొటబొటా కార్చింది రేణు.

'అదేమిటి రేణూ ? . . . . .ఏడుస్తావేం?'

'అమ్మా నాన్నా కలరా తగిలిపోయారు'

పిడుగుపడితే యిలాగే వుంటుంది గాబోలు.

'.... .అప్పట్నుంచీ అక్కడగ్గిరే వుంటున్నాను—

ఆ ఒక్కమాటలో జీవిత చరిత్రఅంతా చెప్పింది రేణు. అధికంగా మాట్లాడ్డం ఆమెకీ తెలియదు. రెండుమాట్లు చెప్పించుకోడం తనకీ అలవాటులేదు.

ఆమర్నాడే వదిన్ని తీసుకు వచ్చేశాడు తను.

రేణు చిన్నప్పట్నా తనతో మాట్లాడ్డం మానేసింది. ఎప్పుడైనా మామయ్యగారి రమవస్తే, రమా, రేణూ, వదినా, తనూ పేకాట వేసేవాళ్ళు. వదిన దూరపు బంధువే. అడపా తడపా అవసరానికి అడ్డుపడి ఆపద గడుపుతుంది ఆత్మీయురాలైంది గూడానూ. అమ్మకి ఒదిన్నిచూస్తే పంచప్రాణాలూనూ. 'తల్లీ నా కాడ పిల్లల్లేని కొరత తీర్చేవు' అందొకసారి. పత్యం వడ్డించి తినిపించే ఒదినతో.

'అదేమిటత్తా. ఎవరివాళ్ళకి వాళ్ళు చేసుకోరూ. బంధువులం అమాత్రం సాయం చెయ్యడం కూడా నో గొప్పేనా? భాగ్యాలా, బంగారమా, చేతి చాకిరీయేగా!' అంది వదిన.

ఇంకోరోజు—


వదినా అమ్మా కష్టసుఖాలు చెప్పుకుంటున్నారు పెరట్లో.

'నాకీ రేణు గురించే పెద్ద బెంగ అత్తా. ఆఖరిపిల్లగదా అని అమ్మా నాన్నా గారాంచేశారు. పోనీకదా అని ప్రైవేటు మేష్టర్ని పెట్టేరు వాళ్ళ బావగారు. చదవదు. పనిపాటలైనా నేర్చుకుంటుందా అంటే అందులోనూ వెనకే. అదేమ అంటే కళ్ళల్లో నీళ్ళు పెట్టుకుంటుంది. దీనికి పెళ్ళెలా అవుతుందో అని ఇదవుతున్నానత్తా. అమ్మా, నాన్నా దీనిభారం నామీద మోపి తప్పుకున్నారు—' అంది వదిన, వేదనంతా కంఠంలోకి తెచ్చుకుంటూ.

(44-వ పేజీ చూడండి)

ప్రతివారం ఆంధ్రదేశమంతటా ౯ లక్షల మంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

## లక్మే కృతమౌ సౌందర్యం




క్రీగంటి చూపుల కాటుక నయనం, ఆకర్షణీయక లలాట తిలకం, శింధూర శృంగార మందార బంధుర మధురా ధరం, సిగ దురిమిన సుమజాల పరిమళం లక్మే టాల్కమ్ పౌడర్ విరళిత శరీర నిర్మల శీతల ఘన సౌరభం!

'లక్మే టాల్కమ్ పౌడర్' రహితం నారీ మణి శృంగారం సర్వ శూన్యం. ప్రాతః కాలపు స్నానానంతరం శరీరమంతటా లక్మే టాల్కమ్ పౌడర్ రాసుకొని హాయిగొలిపే దానిశీతల కరమగు పరిమళంబుతో రోజల్లా హాయిగా ఉండగలరు

సౌందర్యకర
హిమబిందువు

# లక్మే

లక్మే ఒక టాటా ప్రోత్సాహితము

LKY-12T-TEL

# అనుకున్నది . . .

(17వ పేజీ తరువాయి)

'ఛా, అదేమిటే అలా ఇదవుతావు దంతబొమ్మలా వుంది దానికి పెళ్ళికాకపోతే యింకెవరికౌతుందే!—మరీనూ' అంది అమ్మ ఓదార్పుగా

'రాజుకేవైనా సంబంధాలొస్తున్నాయా అత్తా' అని వదిన సందేహమూ ఆశా కలిపి అడిగింది

'అదేమిటే పిచ్చిదానా—రమ పుట్టిన దగ్గిర్నుంచీ వాడికే యిస్తామని అంటున్నారుగదే!

'అవునత్తా నేను మరిచేపోయేనూ' అంది ఒదిన.

ఈ సంభాషణఅంతా చెవులారావిని మనసారా నిట్టూర్చాడు తను

అమ్మతో చెబుదామని నోటిదాకా వస్తుంది. ఏదో ఘోష నోరుపెకిలి మాటరాదు అలాగే విషయం మరుగునపడిపోయింది

అమ్మకి నయమవగానే వదినా, రేణూ వెళ్లారు.

ఆ ముందురోజున రేణుతో మాట్లాడాలని అనిపించింది తనకి వెయ్యి గ్రంథాల వాఙ్మయం తనూ, రేణూ మాట్లాడుకోవాలని మనసు తొందర పెట్టింది

'మంచినీళ్లు పంపించవమ్మా—!' అని మేడమీది నించి కేకపెట్టాడు తను

వదిన మడిగట్టుకుంది రేణు తప్ప ఎవరూలేరు పంపడానికి గమనిస్తూనే ఉన్నాడు తను

'కిందికొచ్చితాగరా ఒదిన మడిగట్టుకుంది'

'రేణూ లేదుటమ్మా అక్కడ?'

'దాని కసలే బిడియం రేణూ బావకి మంచి నీళ్లట పట్టిగెళ్లమ్మా—' లని వినిపించింది.

రేణు మంచినీళ్లు తెచ్చింది

'రేణూ!'

'ఊఁ'

'రేపు వెళ్ళిపోతారు గాబోలు—'

'ఊఁ'

'నన్ను మర్చిపోతావా మీవూరు వెళితే?'

'నీళ్లకోసం కాదన్నమాట—పారబోసెయ్యనా?'

'ఒద్దొద్దు' నీళ్లు తాగాడు తను '—ఎందుకలా చిరాకుపడతావు?—నేను మంచివాణ్ణికాదా?'

'వెళ్లాలి నేను—'

'నిన్నో ముఖ్యమైన ప్రశ్న అడుగుదామని పిల్చేను'

'అడుగు—!'

'నన్ను పెళ్ళాడుతావా?'

'హు!'

'అలాకాదు రేణూ నువ్వు సరేనంటే అమ్మకి నచ్చజెపుతాను అమ్మకి ఇష్టంలేకపోయినా చేసుకుంటాను కూడాను'

రేణు భయపడింది ఎందుకో ఆమె కళ్లు చూస్తే తన సాహసం చల్లారుతుందా అనిపించింది

'మీకు పుణ్యముంటుంది అలాటి మాట్లనకండి'

'నే నన్నదాల్లో తప్పేమీలేదే! నేను పెళ్లే అన్నాను'

'అంతా మనిష్టమేనా ఏమిటి?'

'ఆహా మనిష్టమే నేను చేసుకుంటాను గనకే అడిగేను నీకిష్టంలేదా?'

'మీ యిష్టం, నాయిష్టమేగాదు. పెద్దల అనుమతీ, ఆశీస్సూ వుండాలి.'

'అబ్బో మూగదానివనుకున్నాను బాగా మాట్లాడతావే ఇన్ని తెలుసా నీకు?'

'అన్నీ తెలుసు—'

'ఎందుకంత కఠినంగా మాట్లాడతావు? ఆగోడవేపు చూసి మాట్లాడతావేం? నేనా గోడపాటి చెయ్యనా? ఇటు తిరిగి మాట్లాడవూ?'

'నాకన్నా అన్ని విధాలా తగిన మనిషి వేరేవుంది మీకు నన్ను పరిహాసం చెయ్యడం చాలించండి ఈ పాటికి' అంటూ వెళ్లింది రేణు

రేణు రమ గురించి అన్నమాట అవి

రేణూ వదినా ఉండగా తమ పొరుగున ఒక దారుణం జరిగింది

'రావు' అంటారు వెంకటేశ్వర్రావుని, పొరుగున ఉండేవాడు వాళ్లచెల్లెలు శశి ఎవరో ఎలాగో శశితో స్నేహం చేసుకున్నారు

శశి నమ్మిందతన్ని

నమ్మకాన్ని బలపర్చి వంచనచేశాడతను

శశి మూడోనెల గర్భంతో ఆత్మహత్య చేసుకుంది

ప్రాణం పోతూవుంటే నూతిలోంచి తీశారామెను

ఆఖరుక్షణంలో కూడా వంచకుని పేరు చెప్పలేదు శశి

'ఇద్దర్ని చంపుతున్నాను నన్నూ, నా బిడ్డనీ మూడో మనిషిని కూడా చంపడం అన్యాయం నావల్లకాదు' అంటూ ప్రాణాలు విడిచింది శశి

ఒఖరురోజున—రేణూ వదినా మధ్యాహ్నం బండికి వెళతారు ఆ ఉదయం తనకి రేణుతో మాటాడాలని మళ్లీ అనిపించింది

రేణుతో మాట్లాడాలని అనిపించని దెప్పుడు? ఆస్వరం మధురం ఆదర్శనం స్మరణీయం ఆ చెలువం చిత్రం ఆ ఆకృతే ఒక శిల్పం

టిఫినువేళకి ఉదయం మేడెక్కి కూచున్నాడు తను ఎన్ని కేకలు వేసినా 'ఇక్కడున్నా'నని తప్ప వేరే జవాబులేదు

రేణు ప్లేటూ, గ్లాసూ తెచ్చింది బల్లమీద పెట్టి వరండాలోకెళ్ళినుంచుంది తనకి టిఫిన్ తినాలని పించలేదు

'లోనికి రా రేణూ'

'రాను'

'ఏమిటి చూస్తున్నా వక్కడ?'

'ఏమీలేదు మేడలు ఇంత ఎత్తుగా ఎందుక్కడతారు అని చూస్తున్నాను'

'ఏమిటో నీ సమాధానాలూ నువ్వూ ఎక్కడో పం...రల్లాగా—'

'టిఫిన్ చల్లార్తుంది'

'నేనంటే నీకు అసహ్యమా రేణూ? దూరంగా వెళతావేం?'

' '

'పోనీ భయమా?'

'మిమ్మల్నేకాదు మీ మొగజాతినిచూస్తేనే భయం నాకు?'

తనకి నవ్వు వచ్చింది

'అలాగా ఎందుకో?'

'అమాయకులైన ఆడపిల్లల్ని నమ్మించి నటించి సర్వమూ దోచుకొని—సమయంమించిపోయేక వాటిమ్మల్లా పెద్దవాళ్లమీద నేరంరుద్ది చల్లగా మెల్లిగా జారుకుంటారు సర్వనాశనమయ్యేది ఆడదేగా! మొగాడు మర్యాదగా ఏమీ జరగనట్టు పంట్లాంలో చొక్కాపెట్టుకుని నవ్వుతూ నలగకుండా మాట్లాడుతాడు లోకం, సంఘం, సమాజం, 'పతిత' అనే బిరుదు ఆడదానికి అడక్కుండా యిచ్చేస్తుంది'

'ఓహ్! శశి సంగతేనా నువ్వు అంటున్నది?— అందరు మొగాళ్లూ అలాటివాళ్లే అనుకొంటున్నావా?'

'అనుకోడమేగాదు అంటాను కూడా చాటి చెప్పాలనుకుంది గూడానూ ముందు నమ్మడం, మానం, మనసూ అర్పించడం, గత్యంతరంలేక మరణ మార్గాన్వేషణా ఆడదాని జాతకంలో తప్పవు చావలేని దేవతైనా ఉన్నట్టయితే జీవన్మరణాలమధ్య త్రిశంకు స్వర్గం అనుభవించాలి—' అంది రేణు ఆవేశంతో

తనకీ వచ్చింది ఆవేశం 'ఆపు రేణూ నన్నెందుకలా బాధిస్తావు? ఎవడో రాక్షసుడు చేసిన అమానుష చర్యనుచూసి అందరి విలువా ఎందుకునిర్ణయిస్తావు? నామాట చెబుతున్నా విను. అమ్మమీద ప్రమాణం చేసి చెబుతున్నాను నిన్నేకానీ, మరెవ్వర్నేకానీ— వివాహబంధం ఏర్పడ్డాకే, తాకేది—అలాటి వంచన స్త్రీలోకంలో మాత్రం లేదా?'

'ఉన్నా—నేరం యిద్దరూ చేసినా, ఫలితం ఆడదే అనుభవించాలిగా! ప్రకృతిముద్ర స్త్రీమీదే పడుతుందిగా! భగవంతుడు సార్వకాలికంగా కరిసమనిపించే ఈ నిర్ణయమెందుకు చేశాడో, ఆయన గూడా పురుషుడు గనకా?' రేణు ఆవేశంతో ఎర్రగా అయిపోయింది ఆమెకి నచ్చజెప్పాలంటే ఆవేశం పని చెయ్యదు. క్రమంగా తనే తెలుసుకోవాలి.

[illegible] తను

* * *

చదువుకోసం ఈ రెండేళ్లూ విదేశాలకు తను వెళ్లాక అమ్మా నాన్నా దాటిపోడం, అక్కడి కబుర్లిక్కడా ఇక్కడి కబుర్లక్కడా చేరకపోడం—యిలాటి వెన్నిదెబ్బలు తగిలాయో!

తనమీద వెర్రిఆశలు పెంచుకున్న పిచ్చిరమ ఎలావుందో—

తను వెర్రి మమత పెంచుకుని ఆరోప్రాణమనుకునే రేణు ఎలా వుందో—

బావురుమంటూవున్నది ఇల్లు ఇల్లు సొంతమే అయినా దాన్ని చూడగానే బాధ అనిపించింది ఆదరంతో పలకరించే అమ్మా నాన్నా లేరు


మామయ్య కుటుంబంలో మార్పులొచ్చేయి

మామయ్య పెద్దకూతురు ఉమ పోవడంతో రమని అతనికే యిచ్చి బాంధవ్యం నిలుపుకున్నారుట

తోటలో కూర్చుని ఆలోచిస్తున్నాడు రాజు.

ఇప్పుడు రమ పరకీయ చిన్నప్పట్నించీ తనకే యిస్తామని పట్టుపట్టిన అత్తా మామా ఆమాటే మరిచిపోయారు విధి నిర్ణయం యింకోలా వుందన్నారు ఘటన లేదన్నారు ఎవరికేది ఎక్కడ ప్రాప్తమో అన్నారు

రమనితప్ప మావాడు యింకెవర్నీ చేసుకోడు—పెళ్ళి సంబంధాలట్టుకుని మాయింటివేపు రాకండి అనడానికి లమ్మలేదు. అమ్మ! అభిమానమే అమ



**నెర్వీటాల్**

నరముల బలహీనతకునూ, రక్త పోటుకున్నూ రామ బాణము అనుభవ యుక్తముగా చేయబడినది

8 ఔ సీసా 5–75, పోసేజి 1–75

**ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2**




**శ్రీబాలాంజనేయ ప్రశ్న**

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, వీడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం ఓ చేయండి నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును

**హనుమాన్ జ్యోతిషాలయము,**
10వ లైను, అరండల్ పేట, గుంటూరు2



**గృహములో వాడదగు సినిమా ప్రొజెక్టరుకు ఆర్డరు యివ్వండి**




మీకుటుంబమునకు ఆనందదాయకమైన వినోద కాలక్షేపం, అద్భుతములు, సాహసములు నిముషంలోనే మా ప్రొజెక్టర్‌తో చూడవచ్చును టార్చితోగాని లేక ఏసి/డిసి ఎలెక్ట్రిసిటీతో పని చేయించవచ్చును 35 ఎం ఎం ఫిలింవాడవచ్చు సినిమావలె చిత్రములు తమంతటతామే వివిధ రంగులలో కదలుచుండును ఖరీదు రు 15/-; 40' ఫిలిం & 4'×3' స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకం ఉచితం. పోస్టేజిరు4-50 డీలక్స్‌స్పెషల్ రు25; 60' ఫిలిం, స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకము ఉచితం పూర్తితృప్తి లేనిచో డబ్బు వాపసు కొద్దిస్టాకు వున్నది వెంటనే ఆర్డరు పంపండి

**HollywoodCinemaCorpn(Regd)**
(WAM), 2194, Kalyanpura
Delhi 6.


# అనుకున్నదీ . . .

ఆశయం అమ్మ రక్తం అభిమానంతో పిచ్చెక్కి మనసూ తెలుసుకోలేకపోయింది అమ్మకి నచ్చచెప్ప డానికి అమెరికానుంచి దిగుమతైన తన తెలివి చాల దేమో

ఇప్పుడు అమ్మకి నచ్చచెప్పక్కర్లేదు

రేపే వెళ్లాలి రేణు యిప్పుడెలా వుంటుందో ఏమంటుందో!

ఏమంటుంది అదృష్టమంతా తనదే అంటుంది గాబోలు

అదృష్టం తనది కూడానని చెప్పాలి

'బావా!'

రమ! బాధగా పిలుస్తోందేం?

'వచ్చేవా రమా నేనే వద్దామనుకున్నాను ప్రయాణం బడలికా'

ఉమ పోయినందుకు పరామర్శించాలా లేక తన వివాహానికి అభినందించాలా రమతో మాట్లాడ్డానికి భాష లేదా?

''దానికేంలే బావా ఎవంటాస్తేనేం—'

'ఇక్కడే వుంటున్నావా? అదేమిటలా వున్నావు?'

'అక్కపోతూ నా భాగ్యాన్ని హరించుకుపోయింది బావా'

రమ గాద్గద్యంలోనే చెప్పుకుపోతోంది '—ఒకర్ని మనసారా అనుకోడం యింకొకర్ని పెళ్లాడడం—ఇదంటే నాకెంత భయమో అంతా అయింది అమ్మా నాన్నా బలవంతం చెయ్యకపోతే అవుతుందా? పసితనంనించీ నీ మూర్తిని మనసులో మలచుకొని నీకనుపాపల్లో స్వర్గం నిర్మించుకొన్నాను నా దురదృష్టం అక్క మృత్యురూపంలోనూ, అమ్మా నాన్నల తొందరపాటు రూపంలోనూ వెంటాడింది నన్ను అక్క ఆత్మశాంతి అనే లక్ష్యంకోసం దాని పిల్లలకి తల్లినై పెంచుతున్నాను'

రాజా నిర్ఘాంతపోయాడు సిగ్గుతో, ముగ్ధత్వంతో బావా అనడమైనా చేతకాని రమ—ఏణ్ణర్థం వైవాహిక జీవితంలో ఎంత నేర్చింది!

'విచారించడమెందుకు రమా ఉత్కృష్టమైన మాతృధర్మాన్ని నిర్వహిస్తున్నావు నువ్వు స్వల్పమైన నష్టానికి విచారించడం నీకు తగింది గాదు'

భూకంపానికి చిన్నరాళ్లను కిందికి తోసేసేకొండలా రమ కళ్లు జొటజొటా వర్షించాయి ఆమెని చూస్తే నోటిమాట నోట్లోనే వుండిపోతున్నది

'బాధపడక చేసేదేముంది బావా నాకొక్క విషయం జ్ఞాపకమొస్తోంది యాభైఏళ్లక్రితం అమ్మమ్మకి కూడా ఇదే అవస్థ కలిగిందంట ఎనిమిదేళ్లు నిండని అమ్మమ్మ, కొద్దిపాటి అక్షరజ్ఞానమే వుండిన అమ్మమ్మ—ఇదే పరిస్థితుల్లో వాళ్లక్క భర్తని పెద్దల ఆజ్ఞమీద కట్టుకుంది ఎనిమిదేళ్ల అమ్మమ్మ వాళ్లక్క భర్తని కట్టుకోమంటే ఏమనుకుందో అని చాలాసార్లనిపించేది నాకు ప్రాజ్ఞురాలనై అమ్మమ్మగారింటికి వెళ్ళినప్పుడు అడిగితే, ఏమనుకుంటానే పిచ్చిపిల్లా, దేముడి నిర్ణయంమీద మనం అనుకోడం కూడానా—అంది అమ్మమ్మ చివరిదాకా ఏమీ అనుకోకుండానే కాలం వెళ్ళపోసింది కాలంలో యిన్ని మార్పులొచ్చాయి మనం చదువుకున్నాం ఆలోచిస్తున్నాం అన్నీ మనమే చేస్తున్నామనుకుంటున్నాం—కాని జరిగిందేమిటి? అమ్మమ్మ తెలియకుండా తలవ్వాపితే నేను తెలుసుకుని వూపాను జరిగింది ఇద్దరికీ ఒకటే—కాని ఎంత తారతమ్యం!'

రాజా ఆ మాటల్లో అర్థం బోధపర్చుకోడానికి తికమకపడుతున్నాడు అమెరికాలో చెప్పలేనివెన్నో విషయాలు రమ—ఈ చిన్నిరమ—చెప్పగలగడం దేనికి చిహ్నం?

'అనుకున్నవి అనుకున్నట్టు జరిగితే ఇక మనకీ దైవానికీ తేడా ఏముంది రమా—నీకు అనుభవపూర్వకంగా అర్థమైన సత్యం ఎంత పదునైందో నేనిప్పుడు తెలుసుకున్నాను—అనుకోనివి జరిగినప్పుడే నిబ్బరంగా నిలబడ్డం నేర్చుకోవాలి' అన్నాడు రాజు మాటలు పేర్చుకోడం అతనికి చేతకాలేదు ఇందులో అనుభవం నేర్పవలసినపాఠం ఏదో వుందని తెలుసుకున్నాడు

'—చెప్పేటంత సులువుకాదు బావా చెయ్యడం ముళ్లబాటపై పోయేవాడి బాధగట్టుమీద వెళ్లేవాడికుంటుందా? ఆ ముల్లు తనకాలికీ తగిలితే అర్థమవుతుంది—మనవాళ్లు దీన్నే హాస్యోక్తిగా తనదాకా వస్తేగాని తలనొప్పయినా అర్థంగాదని అన్నారు' అంది రమ విషాదంగా నవ్వుతూ

రాజా ఆమెవేపు నిర్లిప్తంగా చూస్తూ కూర్చున్నాడు

'చీకటిపడుతోంది బావా వెళ్తాను నీకొక మాట చెబుదామని వచ్చాను—నువ్వు కూడా ఒక యింటివాడవవాలని నా కోరిక నే వెళతాను'

రమ ఉద్దేశమేమిటో—నువ్వు కూడా అంటే? తను పరకీయ అయింది దానికి బాధపడుతూ కాలం వెళ్ళబుచ్చకుండ అనా? రమ తనని ప్రేమించింది. నిస్సందేహం తను ఆమెని ప్రేమించాడనీ, తన వివాహం అతనికి ఆఘాతమవుతుందనీ రమ భావించిందా? ఏమో చాలా సహజం అలా అనుకోలేకపోలేదు గాబోలు

తను ఎన్నిసార్లు అనుకున్నాడుగాదు రేణు తనని అంతరాంతరాల్లో ప్రేమిస్తూనే వుంటుందని! పైకి అలా అసహ్యించుకునేట్టు ఒకసారి కనబడితే అదో లెక్క అని తీసి పారేశాడు తను ఒక్కసారయినా చెప్పిందా రేణు? నెప్పక పోడమే చెప్పడం కాబోలు

స్టీమర్లో వస్తూ పొందిన వుత్కంఠ ఎన్నిసార్లో తలపుకు తెచ్చింది దిగి దిగగానే రేణునే చూడాలని సొంతయిల్లు వున్న అక్కడెవరూ లేరు గదా, తిన్నగా అవూరే వెళ్లవచ్చుననీ అనిపించిందేగాని తను ముందు ఇంటికే వచ్చాడు ఇవాళతో అప్పుడే రెండు రోజులయ్యాయి!

రమ తనిని చీకట్లో వదిలి వెళ్ళింది తనూ చీకట్లోకే వెళ్లిందేమో ఒకప్పుడు నిండు జాబిల్లిలా హాసచంద్రికలు వెదజల్లిన రమ—ఇరవైఏళ్ళ రమ జీవితసత్యాన్ని బోధించగలిగిన గాంభీర్యం తెచ్చుకుంది తనయిష్టం ఏమీలేదనీ, భగవంతుడిదీనే అని తెలుసుకుంది రమ శోకంలోనూ, చీకటిలోనూ